Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

ప్రచురణ : తిరుపతి | సంపుటి : 02 | సంచిక :169 | అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణంరాజు | ఆదివారం 21 జూన్ 2026 | పేజీలు : 4 | వెల : 2

పాస్‌పోర్ట్ పోలీస్ వెరిఫికేషన్ సేవల్లో

## రెండో సారి దక్కిన పురస్కారం

వరుసగా రెండో ఏడాది ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్న ఏపీ పోలీస్ శాఖ




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

పాస్‌పోర్ట్ పోలీస్ వెరిఫికేషన్ సేవల అందించడంలో అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్‌కు మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఏపీ పాస్‌పోర్ట్ సేవా దివస్--2026 సందర్భంగా, 2026 జూన్ 19న న్యూఢిల్లీ లోని సుష్మా స్వరాజ్ భవన్‌లో నిర్వహించిన ప్రాంతీయ - మిగతా3లో



## పీఎం కిసాన్ నిధులు విడుదల

- 23వ విడతలో ఒక్కో రైతు ఖాతాలో రూ.2 వేలు చొప్పున జమ
- దేశవ్యాప్తంగా 9.44 కోట్ల మంది రైతులకు లబ్ధి
- గత ప్రభుత్వం భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు ప్రక్రియను అడ్డుకుందన్న మోదీ
- ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డ ప్రధాని

# విధ్వంసం నుంచి వికాసంవైపు




- రైతులకు అండగా ఉన్నాం
- వారిని కాపాడేందుకు ఎంత ఖర్చైనా వెనుకాడబోం: చంద్రబాబు
- రైతులకు లాభసాటిగా ఉండాలని పామాయిల్ పంటను ప్రోత్సహిస్తున్నాం.. మనం ప్రకృతిసేద్యం వైపు మారాలి
- సంజీవని ప్రాజెక్టు ద్వారా అందరి ఆరోగ్యాన్ని కాపాడుతాం
- 'స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రైతులకు ప్రతి విషయంలో అండగా ఉన్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. గతంలో ధాన్యం కొని ఆరు నెలలైనా డబ్బులు వచ్చేవి కావన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు ఇస్తోందన్నారు. రైతు బాగుంటే గ్రామీణ ఆర్థికవ్యవస్థ బాగుంటుందన్నారు. - మిగతా3లో



## పిల్లల భవిష్యత్తుతో జూదం ఆడొద్దు

- నీట్ పరీక్ష కేంద్రం వివాదంపై రాహుల్ ఫైర్
- నాగ్‌పూర్ విద్యార్థికి అబుదాబి పరీక్ష కేంద్రం కేటాయింపుపై కేంద్రంపై రాహుల్ విమర్శలు
- విద్యార్థులు, తల్లిదండ్రుల సహనాన్ని ఎన్‌టీఏ పరీక్షిస్తోందంటూ వ్యాఖ్యలు



## ఎల్‌పీజీ కోసం భారత్ కొత్త దారులు

- భారీ నష్టాల్లో చమురు సంస్థలు
- పశ్చిమాసియా సంక్షోభం కారణంగా అమెరికా నుంచి భారీగా ఎల్‌పీజీ దిగుమతులు
- అధిక ధరలతో దేశీయంగా భారీగా తగ్గిన ఎల్‌పీజీ వాడకం

## 8వ పే కమిషన్ కీలక దశ పూర్తి

- ఉద్యోగుల డిమాండ్ల పరిశీలన షురూ
- వినతుల స్వీకరణ పూర్తి చేసిన 8వ వేతన సంఘం
- అధిక ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్, పాత పెన్షన్ పునరుద్ధరణపై ఉద్యోగ సంఘాల డిమాండ్
- 55 లక్షల ఉద్యోగులు, 69 లక్షల పెన్షనర్లకు లబ్ధి చేకూరే అవకాశం
- దేశవ్యాప్తంగా ఉద్యోగ సంఘాలతో కమిషన్ సంప్రదింపులు



ఏపీలో యోగాంధ్ర కార్యక్రమానికి

# సర్వం సిద్ధం




- నేడు 1.07 కోట్ల మందితో యోగాసనాలు
- నేడు ఉదయం 5 గంటల నుంచే యోగా కార్యక్రమాలు ప్రారంభం
- కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు, యోగా గురువు బాబా రాందేవ్
- యోగాసన కార్యక్రమాలకు చిరునామాగా మారిన ఏపీ

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాష్ట్రంలో యోగాంధ్ర కార్యక్రమానికి సర్వం సిద్ధమైంది. యోగాంధ్రతో ఆరోగ్య విప్లవానికి ఆంధ్రప్రదేశ్ చిరునామాగా మారింది. పట్టణాలు, నగరాల నుంచి పల్లెల వరకు యోగాతో శ్వాసించనున్నారు. రేపు(ఆదివారం) రాష్ట్రంలో ఏకంగా 1.07 కోట్ల మందితో ఏకకాలంలో యోగాసన కార్యక్రమాలు జరగనున్నాయి. రేపు ఉదయం 5 గంటల నుంచే యోగా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. విజయవాడ ఇందిరాంగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, యోగా గురువు - మిగతా3లో

## కాంగ్రెస్ పాలనలో వెనుకబడ్డ తూర్పు భారత్

- ఇప్పుడు అభివృద్ధికి ద్వారంగా మారింది: మోదీ
- ఒడిశాలో రూ.47,600 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు ప్రారంభం
- కాంగ్రెస్ పాలనలో తూర్పు భారత్ నిర్లక్ష్యానికి గురైందని ప్రధాని విమర్శ





## భారత్ ధర్మసత్రం కాదు

- అమిత్ షా వ్యాఖ్యలు
- చొరబాటుదారులను ఓటు బ్యాంకుగా మార్చుకుంటున్నారని విమర్శలు
- ప్రతి చొరబాటుదారుడినీ గుర్తించి దేశం నుంచి పంపిస్తామని స్పష్టీకరణ
- ఈ దేశానికి చెందిన వారు మాత్రమే ఇక్కడుంటారని ఉద్ఘాటన

## విదేశాల్లోనూ 'లేపాక్షి' ఏర్పాటు




- టీడీపీ పాలనలోనే చేనేతలకు స్వర్ణయుగం
- చేనేత --జౌళి శాఖ -- 2 ఏళ్లలో ఎంతో ప్రగతి
- మీడియాకు వివరాలు వెల్లడించిన మంత్రి ఎస్.సవిత

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

టీడీపీ పాలనలో చేనేతలకు స్వర్ణయుగం అని చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. రెండేళ్ల పాలనలో సాధించిన ప్రగతి వివరాలను శనివారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవిత మీడియాకు వివరించారు. ఆ వివరాలిలా ఉన్నాయి.. ఆనాడు అన్న ఎన్టీఆర్ కూడు, గూడు, గుడ్డ నినాదంతో, చేనేత వస్త్రాలకు ప్రాచుర్యం కల్పించారు - మిగతా3లో

# చోకింగ్‌ని గుర్తిద్దాం ప్రాణాలను కాపాడుదాం.

**ఎం.జీ.ఎం స్కూల్ టీచర్ లకు చోకింగ్ పై అవగాహన సదస్సు**



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:**
శ్రీకాళహస్తి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,శ్రీకాళహస్తి ఎం.జీ.ఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఎం.జీ.ఎం స్కూల్ టీచర్‌లకు చోకింగ్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పిల్లలు అన్నం తినే సమయంలో అన్నవాహిక లో సమస్య తలెత్తినపుడు పిల్లలని ఆ సమస్య నుండి కాపాడుటకు తగిన సలహాలను ఇవ్వడమే ఈ చోకింగ్ ముఖ్య ఉద్దేశ్యం. ఈ చోకింగ్ గురించి శ్రీకాళహస్తిలోని ప్రతీ పాఠశాల నందు ఉపాధ్యాయులకు ఈ చోకింగ్ అవగాహనా కార్యక్రమం నిర్వహించి పిల్లలను ప్రాణాప్రాయం నుండి కాపాడాలని వారికి కావలసిన సూచనలను, సలహాలను తెలియచేసారు. ఎం.జీ.ఎం హాస్పిటల్స్ చిన్న పిల్లల డాక్టర్ ఉమామహేశ్వర్ రావు ఈ చోకింగ్ గురించి వివరించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు ఎం.జీ.ఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ చోకింగ్ అవగాహనా కార్యక్రమం శ్రీకాళహస్తి లోని ప్రతీ పాఠశాల యందు ఉపాధ్యాయులకు నిర్వహించి ప్రతీ విద్యార్థికి అవసరమగు సమయంలో ఉపయోగపడాలనే సదుద్దేశ్యంతో ఈ చోకింగ్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎం.జీ.ఎం డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ తెలియచేసారు.

**పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ**

# పారిశుద్ధ కార్మికుల ధర్నా



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:**
శ్రీకాళహస్తి శ్రీకాళహస్తిలోని మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్ధ కార్మికులతో కలిసి నిరసన ధర్నా చేపట్టి కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కేవీ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేసిన ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ పగలనరేయిఅనక నిత్యం మురికి కాలువల్లో దిగి నిర్వహణలో నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులకు జీతాలు పెంపుదల విషయంలో ఎందుకో ప్రభుత్వం జాప్యం చేస్తుందని. ప్రస్తుతం మనిషి జీవన పరిమాణాన్ని పరిగణంలో ఉంచుకొని పారిశుద్ధ కార్మికులకు 30 వేల రూపాయలు జీతం ,శాశ్వత గృహాలు ఇవ్వాల్సిందిగా ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను నెరవేర్చుకునే దిశగా ఈనెల 22వ తేదీన స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేస్తామని 24వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్దకు వెళ్లి జిల్లా కలెక్టర్ ను కలసి వినతి పత్రం అందజేస్తామని. తమ పారిశుద్ధ కార్మికుల సమస్య పరిష్కారం కానీ ఎడల వచ్చే నెల 7వ తేదీన చలో అమరావతి కార్యక్రమం చేపట్టి అమరావతిలో పెద్ద ఎత్తున నిరసన ధర్నాల కార్యక్రమాలు నిర్వహిస్తామని సందర్భంగా తెలియజేశారు .మునిసిపల్ పరిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కరించే దిశగా అధికారులు కార్యాచరణ చేపట్టాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ మానక్‌కు ఓ యల్ యల్**

# ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని ఎంపిక

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:**
పలమనేరు పట్టణంలోని ఓ యల్ యల్ ఇంగ్లీష్ మీ డియం హైస్కూల్ విద్యార్థిని వి.దీప్తిక



రూపొందించిన సైన్స్ ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ మానక్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ఇన్నమ్మ మన్నం తెలిపారు. ప్రస్తుతం పదవతరగతి చదువుతున్న వి.దీప్తిక, ఇటీవల నిర్వహించిన ఇన్‌స్పైర్ మానక్ సైన్స్ పోటీలలో జిల్లా స్థాయిలో తన విండ్ వాషింగ్ మిషన్ ప్రాజెక్ట్‌ను ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని వి.దీప్తికను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థిని విజయానికి మార్గదర్శకంగా నిలిచిన సైన్స్ ఉపాధ్యాయులు మురళి మోహన్‌ను, సహకరించిన జగదీష్‌ను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేసింది.

# భువనేశ్వరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

**టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు**



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, జూన్ 20:**
చిత్తూరు జిల్లా శాంతిపురం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయంలో ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు,మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులుతో కలిసి మండల పార్టీ అధ్యక్షుడు ఎన్. ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మహిళలు ఒకరికొకరు కేకులు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గౌనివారి శ్రీనివాసులు మాట్లాడుతూ.. భువనేశ్వరి మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచారని, సమాజ సేవలో ఆమె అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయ మని పేర్కొన్నారు. ఎన్.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి భువనేశ్వరి నిరంతరం కృషి చేస్తున్నారని, ముఖ్యమంత్రి ఎన్.నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతి కార్య కర్తను మరింత బలోపేతం చేసే దిశగా పనిచేస్తున్నామని తెలిపారు.కలియుగ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో భువనేశ్వరి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ డైరెక్టర్ విశ్వనాథ్ నాయుడు, మండల నాయకులు గోపాల్, నాగరాజు, ఆర్.ఎస్.మణి, ఏఎంసీ నాగరాజు, లోకి, మహిళా నాయకురాళ్లు సుగుణమ్మ, చంద్రకళ, శకుంతల, అనసూయ, పుష్ప, శ్యామలతో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్ణముఖి నది పునరుజ్జీవనానికి స్వచ్ఛ స్వర్ణముఖి ఉద్యమం

## ఎమ్మెల్యే మద్దతు కోరిన కోలా విశాలి



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:**
శ్రీకాళహస్తి స్వర్ణముఖి నది కేవలం ఒక నది మాత్రమే కాదని, అది మన ప్రాంతపు ఆధ్యాత్మిక, సాంస్కృతిక, పర్యావరణ వారసత్వానికి సజీవ చిహ్నమని తేజోభారత్ సంస్థాపక అధ్యక్షురాలు, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం బోర్డు మెంబర్ కోలా విశాలి పేర్కొన్నారు. కాలుష్యం,ఆక్రమణల బారిన పడుతున్న పవిత్ర స్వర్ణముఖి నదిని సంరక్షించుకోవడానికి, పునరుజ్జీవింపజేయడానికి స్వచ్ఛ స్వర్ణముఖి పేరిట ఒక ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు ఆమె ప్రకటించారు. ఈ ప్రజా ఉద్యమానికి మద్దతు, మార్గదర్శకత్వం అందించాలని కోరుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి శుక్రవారం ఆమె ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న కూటమి సమావేశంలో ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కోలా విశాలి మాట్లాడుతూ.. పంచభూత స్థలాలలో ఒకటైన ప్రసిద్ధ శ్రీకాళహస్తీశ్వర ఆలయం ఈ నదీ తీరాన్నే వెలిసిందని, అలాగే ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి కలంకారీ కళ సైతం ఈ నది నీటిపైనే ఆధారపడి వృద్ధి చెందిందని గుర్తుచేశారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన స్వర్ణముఖి నది నేడు మితిమీరిన వ్యర్థాల విసర్జన, కాలుష్యం మరియు పబ్లిక్ అవేర్నెస్ లేకపోవడం వల్ల తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గంగను ప్రక్షాళన చేసిన నమామి గంగే, గుజరాత్‌లోని సబర్మతి రివర్‌ఫ్రంట్ ,ముసి నది పునరుజ్జీవన ప్రయత్నాలతో పాటు ఏపీ ప్రభుత్వం గోదావరి నది సంరక్షణకు చేపట్టిన చర్యల స్ఫూర్తితోనే స్వచ్ఛ స్వర్ణముఖి ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నట్లు ఆమె వివరించారు. ఇందులో భాగంగా నదిలో కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి డాక్యుమెంట్ చేయడం.నదీ తీరాలలో క్రమబద్ధంగా పారిశుధ్య డ్రైవ్‌లు నిర్వహించి వ్యర్థాలను తొలగించడం వ్యర్థాల సేకరణ, వర్గీకరణ కోసం వ్యూహాత్మక ప్రాంతాలలో ప్రత్యేక సౌకర్యాల ఏర్పాటు నదీ పరివాహక ప్రాంతాల్లో స్థానిక జాతులకు చెందిన మొక్కలను నాటడం పాఠశాలలు, కళాశాలలు, దేవాలయాలు, పబ్లిక్ ప్రదేశాలలో విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించడం. యువత, భక్తులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలతో ఒక పెద్ద వాలంటీర్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు చేస్తామన్నారు. ప్రకృతి సేవయే, సమాజ సేవ అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని, మన పూర్వీకులు మనకు అందించిన స్వర్ణముఖి నదిని రాబోయే తరాలకు క్లీన్ అండ్ గ్రీన్‌గా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కోలా విశాలి పిలుపునిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపే స్థానిక ఎమ్మెల్యే నాయకత్వంలో, ఈ స్వచ్ఛ స్వర్ణముఖి కార్యక్రమాన్ని ప్రారంభించి, దీనిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఒక మోడల్ పర్యావరణ ఉద్యమంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని ఆమె ఈ సందర్భంగా ఎమ్మెల్యేను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి త్రో చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, బిజెపి కోఆర్డినేటర్ కోలా ఆనంద్ కుమార్, టిడిపి నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన సందర్భంగా**

# మొక్కులు తీర్చుకున్న బొజ్జల రిషితా రెడ్డి



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:**
కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి శ్రీకాళహస్తి నుంచి తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో భాగంగా రేణిగుంట చెక్‌పోస్ట్ రమణ విలాస్ సర్కిల్‌కు చేరుకున్న ఆమెకు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలలతో ఘన స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదినాన్ని పురస్కరించుకుని రిషితా రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కష్టకాలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలకు భువనేశ్వరి అందించిన ధైర్యం, భరోసాను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో విజయవంతంగా ముందుకు సాగుతోందని రిషితా రెడ్డి పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం తిరుమల వైపు పాదయాత్రను కొనసాగించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, సుబ్రహ్మణ్యం రెడ్డి, మునిస్వామి నాయుడు, పుష్పనాదం, కన్నా రెడ్డి, నవాబ్,భాస్కర్ యాదవ్, బాబు దినేష్, మేరీ, సుధామణి, హామీద్, శివయ్య నాయుడు, వంశీ, కిరణ్, తేజ, చైతన్య పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పుట్టినరోజు వేడుకలు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:**
శ్రీకాళహస్తిలో అత్యంత వేడుకగా పండుగ వాతావరణంలో నిర్వహింపబడింది. బిజెపి నాయకులు కార్యకర్తలు కోలా ఆనంద అభిమానుల నడుమ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోల ఆనంద్ పుట్టినరోజు వేడుకలు పండుగ వాతావరణంలో అత్యంత వేడుకగా నిర్వహించారు. అధికారులు, కూటమి నాయకులు కోలా ఆనందును కలిసి గజమాలలతో శాలువాలతోసత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ మాట్లాడుతూ సేవే లక్ష్యంగా తన పుట్టినరోజు వేడుకలు శనివారం నిర్వహింపబడుతున్నాయని, నియోజకవర్గంలో అనేక చోట్ల అన్నదాన కార్యక్రమాలు, పేదలకు బట్టలు పంపిణీ ,ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు బ్రెడ్లు ఫ్రూట్స్ పంపిణీ లాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నిన్న తనకు పుట్టినరోజు వేడుకలు నిర్వహించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి అన్న ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# రైతు సంక్షేమమే ధ్యేయం బొజ్జల బృందమ్మ

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:**



శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృ మూర్తి బొజ్జల బృందమ్మ పేర్కొన్నారు. తొట్టంబేడు మండలం కారాకొల్లు గ్రామంలో శనివారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ పథకం మొదటి విడత నగదును ఆమె చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అర్హులైన రైతులందరికీ మొదటి విడత కింద మొత్తం రూ. 18.55కోట్లు నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని, ఆ మొత్తాన్ని లబ్ధిదారులకు అందజేస్తున్నామని తెలి పారు. పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందిస్తున్న ఈ నగదును రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఆకాంక్షించారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నారని, రాబోయే రోజుల్లో రైతులకు మరిన్ని మేలు చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజానాయుడు, శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, జయచంద్రనాయుడు, కారకొల్లు గ్రామ పరిసర ప్రాంతాల రైతులతో పాటు, స్థానిక కూటమి నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయం బొజ్జల బృందమ్మ



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:**
శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృ మూర్తి బొజ్జల బృందమ్మ పేర్కొన్నారు. తొట్టంబేడు మండలం కారాకొల్లు గ్రామంలో శనివారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ పథకం మొదటి విడత నగదును ఆమె చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అర్హులైన రైతులందరికీ మొదటి విడత కింద మొత్తం రూ.18.55కోట్లు నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని,ఆ మొత్తాన్ని లబ్ధిదారులకు అందజేస్తున్నామని తెలిపారు. పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందిస్తున్న ఈ నగదును రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఆకాంక్షించారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నారని, రాబోయే రోజుల్లో రైతులకు మరిన్ని మేలు చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజానాయుడు, శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, జయచంద్రనాయుడు, కారకొల్లు గ్రామ పరిసర ప్రాంతాల రైతులతో పాటు,స్థానిక కూటమి నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# యువకుడిపై దాడి... నలుగురిపై కేసు...

**ఒకరి అరెస్ట్.. మరో ముగ్గురి కోసం గాలింపు**

**ఘటన వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి పార్థసారథి**

**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, జూన్ 20:**



చిత్తూరు జిల్లా కుప్పం మండలం కడిచికొట్టాల గ్రామంలో చోటుచేసుకున్న ఘర్షణలో ఓ వ్యక్తిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటనపై కుప్పం అర్బన్ పోలీసులు నలుగురిపై కేసు నమోదు చేశారు. ఒక నిందితుడిని అదుపులోకి తీసుకోగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు కుప్పం డీఎస్పీ పార్థసారథి తెలిపారు. డీఎస్పీ వెల్లడించిన వివరాల ప్రకారం,శుక్రవారం రాత్రి సుమారు 9.15 గంటల సమయంలో గ్రామా నికి చెందిన సంజయ్, విక్రమ్‌తో పాటు మరో ఇద్దరు వ్యక్తులు మద్యంమత్తులో కనకస్వామిపై దాడి చేయాలనే ఉద్దేశంతో అతని ఇంటి వద్దకు వెళ్లారు. అయితే కనకస్వామి ఇంట్లో లేకపోవడంతో ఇంటి తలుపులను బలంగా కొడుతూ హంగామా సృష్టించారు. తలుపులు బాదుతున్న శబ్దాలు విని గ్రామానికి చెందిన మునిస్వామి అక్కడికి చేరుకుని వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా, ఆగ్రహానికి గురైన నిందితులు అతనిపై దాడికి పాల్పడి తలకు తీవ్ర గాయాలు చేశారు. ఘర్షణను ఆపేందుకు ప్రయత్నిం చిన మరికొందరు గ్రామస్తులపై కూడా దాడి చేసి అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. ఫిర్యాదు అందు కున్న పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టగా, గత వారం జరిగిన వివాదమే ఈ ఘటనకు కారణమైనట్లు గుర్తించారు. కనకస్వామి ఇంటి పరిసరాల్లో అనుమా నాస్పదంగా తిరుగు తున్న సంజయ్‌ను తన ఇంటివద్దకు రాకూడదని కనకస్వామి హెచ్చరించడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనపై కక్ష పెంచుకున్న సంజయ్ తన ముగ్గురు సహచరులతో కలిసి కనకస్వామిపై దాడి చేసేందుకు అతని ఇంటికి వెళ్లినట్లు పోలీసులు భావిస్తున్నారు. అయితే అతను ఇంట్లో లేకపోవడంతో అక్కడికి వచ్చిన మునిస్వామితో ఘర్షణకు దిగినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కుప్పం అర్బన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ప్రధాన నిందితుడు సంజయ్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని, పరారీలో ఉన్న విక్రమ్‌తో పాటు మరో ఇద్దరి కోసం ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. నిందితులను త్వరలోనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ పార్థసారథి స్పష్టం చేశారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# ఏపీలో యోగాంధ్ర కార్యక్రమానికి సర్వం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

బాబా రాందేవ్ పాల్గొంటున్నారు. ఒకప్పుడు నగరాలు, పట్టణాల్లో ఆరోగ్యాభిలాషులకు మాత్రమే పరిమితమైన యోగా, కూటమి ప్రభుత్వం చొరవతో ఇప్పుడు పల్లెల వరకు చేరింది. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాంధ్ర-2026 పేరుతో దేశంలోనే ఆంధ్రప్రదేశ్?లో మాత్రమే రెండు వారాలపాటు యోగాసన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. గ్రామ, వార్డు సచివాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలు, పార్కులు, సముద్రతీరాలు, ఇలా ప్రజలు చేరే ప్రతి ప్రదేశం యోగాసనాలకు వేదికగా మారాయి. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు అనుసరించి ఈ నెల 7 నుంచి రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర- 2026 ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.

**కోటి దాటిన రిజిస్ట్రేషన్లు**

అమరావతిలో రాష్ట్రస్థాయి యోగాసన కార్యక్రమం, జిల్లా కేంద్రాల నుంచి గ్రామ/వార్డు సచివాలయాల వరకు యోగాసన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరిగాయి. యోగాను కేవలం వ్యాయామంగా కాకుండా జీవనశైలిగా మలచాలన్న సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాకరంగా చేపట్టిన భాగస్వామ రిజిస్ట్రేషన్ల ద్వారా కోటి 7లక్షల 41 వేల148 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. జిల్లాల జనాభా ప్రతిపాదికన కోటి 4 లక్షల 93 వేల 947 మందితో రిజిస్ట్రేషన్లు చేయించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా, దీనిని అధిగమించి అదనంగా 2 లక్షల 47వేల 201 మంది పేర్లు నమోదు చేసుకున్నారు.

మరోవైపు 26 థీమాటిక్ యోగాసన కార్యక్రమాలు జరగ్గా 35,603 మంది పాల్గొన్నారు. పర్యాటక ప్రాంతాల్లో 56 కార్యక్రమాలు జరగ్గా 59,458 మంది పాల్గొన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో రేపు జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులు,




ప్రత్యేక అతిథులుగా పతాంజలి బాబా రాందేవ్, యోగా అండ్ నేచురోపతి ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు, ఇతర ప్రముఖులు పాల్గొంటారు.

**రాష్ట్రవ్యాప్తంగా 1.33 లక్షల వేదికలు**

ఈ కార్యక్రమానికి సమాంతరంగా జిల్లాల్లో జరిగే కార్యక్రమాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొననున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.33 లక్షల వేదికల ద్వారా కోటి 7లక్షల 41వేల 148 మంది యోగాసనాలు వేయనున్నారు. ప్రతి జిల్లాలో సగటున 4,450 చొప్పున వేదికలు సిద్ధమయ్యాయి. విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమానికి సంబంధించి ఇందిరాగాంధీ స్టేడియం, అంబేద్కర్ ఆడిటోరియంలో కలిపి పదివేల మంది యోగసనాలు వేయనున్నారు. వీటితోపాటు జిల్లాల్లో జరిగే కార్యక్రమాల్లో సోలో ఫర్ఫార్మెన్స్?, బృంద ఫర్ఫార్మెన్స్?, ఉత్తమ ఛాయాచిత్రాలు, దృశ్యం, పాటలు, నినాదాలు, వక్తృత్వ, ఇతర పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందచేయనున్నారు.

**యోగాసన కార్యక్రమాలకు ఏపీ చిరునామా**

యోగాసన కార్యక్రమాలు, ఏర్పాట్లు, ఇతర అంశాల్లో ప్రభుత్వం జిల్లా అధికారుల మధ్య పోటీ పెట్టింది. రిజిస్ట్రేషన్లు, ట్రైనర్లకు శిక్షణ, పౌరుల మ్యాపింగ్, వేదికల ఖరారు, యోగా పోటీల కేటగిరిల్లో జిల్లాల మధ్య పోటీ పెట్టగా అన్ని కేటగిరీల్లో కలిపి ఏలూరు తొలిస్థానంలో నిల్చింది. పశ్చిమగోదావరి జిల్లా-2, శ్రీకాకుళం-3, మార్కాపురం-4, అనంతపురం జిల్లా 5వ స్థానంలో నిలిచింది. యోగాంధ్ర కార్యక్రమాలతో ముఖ్యంగా యువత, మహిళల్లో చైతన్యం కనిపించింది. మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, యువజన సంఘాలు, ఇతర సంఘాలు యోగాంధ్ర కార్యక్రమాలను తమవిగా భావించి విజయవంతం చేశాయి. యోగా ద్వారా కుటుంబ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చన్న సందేశం ప్రజల్లోనికి వెళ్లింది. దీనివల్లే లక్ష్యానికి మించి రిజిస్ట్రేషన్లు జరిగాయి. యోగాసన కార్యక్రమాలకు ఏపీ చిరునామాగా మారింది.

# వైసీపీ ట్రాప్‌లో చింతమనేని

**ఏలూరు :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రత్యర్థులను రెచ్చగొట్టి మాట్లాడించడం ఒక అలవాటైన విద్య. ఒక విషయాన్ని వివాదాస్పదం చేయడం కూడా ఆ పార్టీకి తెలిసినంతగా మరో పార్టీకి తెలియదు. ఇప్పుడు దెందులూరు నియోజకవర్గం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ విషయంలో అలానే చేసింది ఆ పార్టీ. ఆయనను రెచ్చగొట్టి.. రహదారిపైకి వచ్చేలా చేసి.. దానిపై వ్యతిరేక ప్రచారం చేయించి.. రాజకీయ లబ్ధి పొందాలని చూసింది. అందులో కొంత వరకు సక్సెస్ అయ్యింది కూడా. చింతమనేని ప్రభాకర్ కు వ్యతిరేకంగా లాయర్ ఈడుపుగంటి శ్రీనివాసరావు తో వైసిపి ఆడిన హైడ్రామా.. నిజంగా పక్కా పొలిటికల్ స్క్రీన్ తో చేసినదే. ప్రెస్మీట్లో లాయర్ ఈడుపుగంటి శ్రీనివాసరావు చింతమనేని ప్రభాకర్ రావు కుటుంబ సభ్యులకు విమర్శలు చేశారు. నా వెంట్రుక కూడా పీకలేరు అంటూ.. చింతమనేని లో ఉన్న ఆగ్రహాన్ని బయటకు తీసేలా చేసి రెచ్చగొట్టారు. అనుకున్నది సాధించగలిగారు.దెందులూరు లో గెలిచారు చింతమనేని ప్రభాకర్ రావు వైసీపీ నేత కొఠారు అబ్బయ్య చౌదరిపై. సహజంగానే మాస్ ఇమేజ్ ఉంది చింతమనేని ప్రభాకర్ కు. దానిని దెబ్బతీసేందుకు టిడిపి ముసుగు వేసుకొని ఉన్న లాయర్ ఈడుపుగంటి శ్రీనివాసరావును ఆశ్రయించారు.



చింతమనేని ప్రభాకర్ ను ఆయనతో తిట్టించారు. చింతమనేని అనుచరులపై లేనిపోని ఆరోపణలు చేశారు. అంతటితో ఆగకుండా చింతమనేని కుటుంబ సభ్యులు, కుమార్తెలపై కూడా పరోక్ష వ్యాఖ్యలు చేసి ప్రభాకర్ లో ఉన్న ఆగ్రహాన్ని తట్టి లేపారు. ఈ మొత్తం ఒక పొలిటికల్ అజెండాగా సాగించారు అబ్బయ్య చౌదరి. లాయర్ ఈడుపుగంటి శ్రీనివాసరావు అబ్బయ్య చౌదరితో కలిపి చేసిన రాజకీయాన్ని టిడిపి హై కమాండ్ సైతం గుర్తించింది. అందుకే ఆయనను పార్టీ నుంచి బహిష్కరించింది.మొన్నటి ఎన్నికల్లో దెందులూరు నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు చింతమనేని ప్రభాకర్. ఓడిపోయిన అబ్బయ్య చౌదరి ఎలాగైనా నియోజకవర్గంలో నిలదొక్కుకోవాలని చూశారు. కూటమి ప్రభుత్వంతో పాటు చింతమనేని డిఫెన్స్ లో పడేయాలని ఒక లోతైన వ్యూహాన్ని రచించారు. చింతమనేని దెబ్బ కొట్టేందుకు ఆయనకు అత్యంత ఆప్తుడిగా ఉంటూ? లోగుట్లు తెలుసుకున్న ఈడుపుగంటి శ్రీనివాసరావు వాటిని అస్త్రంగా మలుచుకున్నారు. చింతమనేని ఆర్థిక మూలాలను, కుటుంబ ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రెస్ మీట్ లు పెట్టడానికి వైసీపీ బ్యాక్ అండ్ సపోర్ట్ తీసుకున్నారు. అలా ఆడిన వ్యవహారంలో చింతమనేని చిక్కుకున్నారు. చింతమనేనిని మానసికంగా దెబ్బతీసేందుకు ఆయన కుటుంబ సభ్యులను సైతం వివాదాల్లోకి లాగారు. అబ్బయ్య చౌదరి తవ్విన గొయ్యిలో చింతమనేని ప్రభాకర్ ఆవేశంతో పడిపోయారు. దీనిని శాంతిభద్రతల సమస్యగా చూపి వైసిపి ప్రచారాస్త్రంగా మార్చుకుంటుంది. కానీ వైసీపీతో చేతులు కలిపిన ఈడుపుగంటి శ్రీనివాసరావును టిడిపి హై కమాండ్ సస్పెండ్ చేసి కొంత దిద్దుబాటు చర్యలకు దిగింది.

# ఆర్థిక ప్రగతిపై లోకేష్ కొత్త రోడ్‌మ్యాప్

**విజయవాడ :** ఏపీలోని టీడీపీ కూటమిలో యువ మంత్రిగా ఉన్న నారా లోకేష్ జాతీయ స్థాయిలో తన పలుకుబడిని మరింతగా పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏపీ మంత్రిగా ఆయన కేవలం రాష్ట్రానికే పరిమితం కావడం లేదు. అదే సమయంలో ఢిల్లీకి అనేక సార్లు వెళ్ళి వస్తున్నారు. కేంద్ర మంత్రులను విరివిగా కలుస్తున్నారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కూడా సమావేశం అవుతున్నారు. తాను చురుకైన యువ నేతగా ఏపీ రాజకీయాల్లో ఉన్నాను అని తెలియచేసేందుకు ఈ పర్యటనలు లోకేష్ కి ఎంతగానో దోహదపడుతున్నాయన్న విశ్లేషణలు ఉన్నాయి.కేవలం దేశ రాజధాని ఢిల్లీకి మాత్రమే లోకేష్ పర్యటనలు పరిమితం కావడం లేదు, ఆయన వివిధ రాష్ట్రాలలో కూడా పర్యటిస్తున్నారు. రాష్ట్రానికి సంబంధించిన అంశాల మీదనే ఈ పర్యటనలు అని ప్రచారం జరుగుతున్నా వాటితో పాటుగా స్వామి కార్యం అన్నట్లు లోకేష్ ఆయా రాష్ట్రాలలో అధికారంలో ఉన్న నాయకులను ముఖ్యమంత్రులను కలుసుకుంటూ వారితే మమేకం అవుతూ యంగ్ డైనమిక్ లీడర్ గా తనను తాను ఆవిష్కరించుకునే ప్రయత్నం చేస్తున్నారు.ఇదిలా ఉంటే నారా లోకేష్ తాజాగా పశ్చిమ బెంగాల్ కి వెళ్ళారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సువేందు అధికారితో కోల్ కతాలో భేటీ అయ్యారు. ఇరువురు నేతలు రెండు రాష్ట్రాలకు సంబంధించిన విషయాలను చర్చించుకున్నారు. ఏపీలో అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి లోకేష్ సువెందుకు తెలిపారు. ఏపీలో అత్యధిక మందికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని కూడా చెప్పారు. శిపశ్చిమ బెంగాల్ లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. ఏపీ బెంగాల్ మధ్య ఉన్న సాంస్కృతిక బంధాలను మరింత బలోపేతం చేద్దామని సువేందుని లోకేష్ కోరడం విశేషం. ఇదే సందర్భంలో పశ్చిమ బెంగాల్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ నిర్మాణానికి తగిన స్థలాన్ని కేటాయించాలని, తిరుమలలో పశ్చిమ బెంగాల్ భవన్ నిర్మాణానికి అన్ని విధాలా సాయం అందిస్తామని సువేందుకు లోకేష్ విన్నవించారు.ఇంతకు ముందు ముంబై పర్యటనకు వెళ్ళిన నారా లోకేష్ మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ తో కూడా భేటీ అయి అనేక అంశాలను ముచ్చటించారు. ఇలా లోకేష్ బీజేపీలో కీలకమైన రాష్ట్రాలకు చెందిన ఇద్దరు యువ ముఖ్యమంత్రులతో భేటీలు వేయడం రాజకీయంగా ఆసక్తిని కలిగించే అంశంగానే చూస్తున్నారు ఈ ఇద్దరు నేతలూ బీజేపీలో ఎంతో భవిష్యత్తు ఉన్న వారు కావడం విశేషం. ఇక ఏపీ నుంచి రాజకీయంగా ఎదుగుతున్న నేతగా లోకేష్ ఉన్నారు. దాంతో ఆయన జాతీయ స్థాయిలో అధికారంలో ఉన్న పార్టీ బీజేపీ పెద్దలతో పాటు యువ ముఖ్యమంత్రులతోనూ అదే రకమైన సాన్నిహిత్యం నెరపడం వెనక ముందు చూపు ఉందని అంటున్నారు. రానున్న రోజులలో ఆయన ఇదే తీరులో మరెంత మంది ముఖ్యమంత్రులను కీలక నేతలను కలుస్తారు అన్నది కూడా చర్చనీయాంశంగా ఉంది. ఏది ఏమైనా ఏపీకి చెందిన మంత్రిగా ఉన్న లోకేష్ తన పలుకుబడిని జాతీయ స్థాయిలో ఒక క్రమపద్ధతిలో విస్తరించుకుంటున్నారు అన్న మాట అయితే గట్టిగా వినిపిస్తోంది.

జాతీయ స్థాయిలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో పర్యటిస్తున్న మంత్రి నారా లోకేష్ ఏపీ ఆర్థిక ప్రగతిపై సరికొత్త రికార్డు రోడ్‌మ్యాప్‌ను ప్రకటించారు. ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ కోల్‌కతాలో నిర్వహించిన ఒక ప్రతిష్టాత్మక ప్రత్యేక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. భారతదేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పానికి అనుగుణంగా.. ప్రస్తుతం 220 బిలియన్ డాలర్లుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను భవిష్యత్తులో ఏకంగా 2.4 ట్రిలియన్ డాలర్ల మహా సామ్రాజ్యంగా విస్తరించడమే తమ కూటమి ప్రభుత్వ అంతిమ లక్ష్యమని లోకేష్ స్పష్టం చేశారు. ఈ అద్భుత వృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలంటూ పశ్చిమ బెంగాల్‌కు చెందిన పారిశ్రామిక దిగ్గజాలు, వ్యాపార వర్గాలకు ఆయన బహిరంగ పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులకు ఏ విధంగా దేశంలోనే అత్యంత అనుకూలమైన గమ్యస్థానంగా మారిందో వివరించడానికి మంత్రి లోకేష్ సరికొత్తగా 3హ సూత్రాన్ని తెరపైకి తెచ్చారు. మొదటి 'హ' అంటే స్పీడ్ , రెండో 'హ' స్టెబిలిటీ , మూడో 'హ' సర్వీస్ అని ఆయన అభివర్ణించారు. మీరు మాతో చేతులు కలిపిన మరుక్షణమే.. అది కేవలం మీ ప్రైవేట్ ప్రాజెక్ట్ మాత్రమే కాదు, మా ప్రభుత్వ ప్రాజెక్ట్‌గా మారుతుంది. పారిశ్రామికవేత్తలు దశాబ్దాల తరబడి అనుమతుల కోసం తిరిగే రోజులకు ఏపీలో స్వస్తి పలికాం. స్పీడ్ గవర్నెన్స్ ద్వారా నిర్ణీత కాలంలోనే పనులు పూర్తి చేసి చూపిస్తాం అని లోకేష్ కార్పొరేట్ వర్గాలకు గట్టి నమ్మకాన్ని ఇచ్చారు. ఇదే తరుణంలో జాతీయ స్థాయిలో రాజకీయ స్థిరత్వాన్ని అందిస్తూ, దేశాన్ని సంస్కరణల వైపు నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని ఆయన ప్రత్యేకంగా కొనియాడారు.ఈ పర్యటనలో భాగంగా ఐసీసీ సదస్సుతో పాటు కోల్‌కతా కేంద్రంగా ఉన్న పలువురు ప్రముఖ జాతీయ స్థాయి పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేష్ ప్రత్యేకంగా వన్-టు-వన్ సమావేశాలు నిర్వహించారు. గ్రీన్ ఎనర్జీ, మాన్యుఫాక్చరింగ్, లాజిస్టిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాలకు చెందిన టాప్ సీఈఓలతో విడివిడిగా భేటీ అయ్యారు. రాబోయే ఐదేళ్లలో ఏపీలో 78.5 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించేందుకు తెచ్చిన నూతన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ గురించి వారికి వివరించారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో భారీ గ్రీన్ ఎనర్జీ హబ్‌ను ప్లాన్ చేస్తున్న పారిశ్రామిక దిగ్గజాలు.. ఏపీలో ఉన్న సుదీర్ఘ సముద్ర తీరం, పోర్టు ఆధారిత మౌలిక వసతుల వైపు దృష్టి సారించేలా లోకేష్ తన ప్రతిపాదనలను ముందుంచారు.మంత్రి లోకేష్ ప్రతిపాదించిన ఈ 2.4 ట్రిలియన్ డాలర్ల విజన్, త్రీ ఎస్ ఫార్ములా కోల్‌కతా పారిశ్రామిక వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది. కేవలం విధానాల ప్రకటనలకే పరిమితం కాకుండా, అమరావతి రాజధాని నిర్మాణం, విశాఖపట్నంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీ స్థాపన, ఐటీ కారిడార్ల విస్తరణ వంటి ప్రత్యక్ష ప్రాజెక్టులను లోకేష్ ఈ పర్యటనలో ప్రొజెక్ట్ చేశారు. ల్యాండ్ అక్విజిషన్ వేగవంతం చేస్తామని, పారిశ్రామికవేత్తలకు ఎర్రటి తివాచీ పరుస్తామని మంత్రి లోకేష్ ఇచ్చిన భరోసాతో బెంగాల్‌కు చెందిన పలు మల్టీనేషనల్ కంపెనీలు త్వరలోనే క్షేత్రస్థాయి పరిశీలన కోసం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

## విధ్వంసం నుంచి వికాసంవైపు

-మొదటిపేజీ తరువాయి

వైఎస్సార్సీపీ హయాంలో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. భూమి తల్లితో సమానం, అలాంటి భూమికి ఎక్కువ యూరియా వేస్తున్నామని తెలిపారు. తాత్కాలిక ప్రయోజనం కోసం రైతులు ఎక్కువ యూరియా వినియోగిస్తున్నారన్నారు. ఎక్కువ రసాయనాలు వినియోగిస్తే, ఇతర దేశాలు మన ఉత్పత్తులను దిగుమతి చేసుకోవన్నారు. మన ఉత్పత్తులను ఇతర దేశాలు దిగుమతి చేసుకోకపోతే నష్టం జరుగుతోందన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్లలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, 'పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ' కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. " రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా తయారైంది. రైతులకు లాభసాటిగా ఉండాలని పామాయిల్ పంటను ప్రోత్సహిస్తున్నాం. పామాయిల్ పంటలో అంతర్గత పంటలూ వేసుకోవచ్చు. నా జీవితంలో ఇవాళ్టికి మించిన ఆనందం మరొకటి లేదు. ఇవాళ మూడు మంచి కార్యక్రమాల్లో పాల్గొన్నాను. యోగా, స్వచ్ఛాంధ్ర, అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్నాను. సంపద సృష్టించి, మీ కష్టాలు తీరుస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.7 వేలు జమ చేశాం. పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ కింద రూ.3,125 కోట్లు విడుదల చేశాం. బటన్ నొక్కగానే 99.8 శాతం రైతులకు నిధులు జమయ్యాయి. రైతులకు ఏటా రూ.20 వేలు ఇస్తామని హామీ ఇచ్చి నిలబెట్టుకున్నాం. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించింది. విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తామని మీకు హామీ ఇచ్చాం. మమ్మల్ని నమ్మి 95 శాతం మంది ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించారు" అని చంద్రబాబు తెలిపారు.

"రైతులకు లాభసాటిగా ఉండాలని పామాయిల్ పంటను ప్రోత్సహిస్తున్నాం. పామాయిల్ పంటలో అంతర్గత పంటలూ వేసుకోవచ్చు. మనం ప్రకృతిసేద్యం వైపు మారాలి. సంజీవని ప్రాజెక్టు ద్వారా అందరి ఆరోగ్యాన్ని కాపాడుతాం. ఒకప్పుడు ఆంధ్రా అంటే వరి, తెలంగాణ అంటే మెట్ట పొలాలు. ఇప్పుడు ఆంధ్రాను డామినేట్ చేసి తెలంగాణ వరిని పండిస్తోంది. రైతులను కాపాడేందుకు ఎంతైె ఖర్చైనా వెనుకాడబోం. రొయ్యల ఫీడ్ ధరను కిలోకు రూ.12 పెంచితే, రూ.8కి తగ్గించాం. కిలో తోతాపుర మామిడికి రూ.4 ఇస్తున్నాం. రైతులను కాపాడుకునే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది."

**రైతులతో ముఖాముఖి**

అంతకుముందు లింగంగుంట్ల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సీఎం చంద్రబాబు సందర్శించారు. నెట్ జీరో కాన్సెప్టులో భాగంగా అంగన్వాడీలకు ఇండక్షన్ స్టవ్‌లను సీఎం పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రానికి ఇండక్షన్ స్టవ్, స్టీల్ పాత్రలు అందించారు. అనంతరం స్వయంగా రాగిజావ తయారుచేసి సీఎం చంద్రబాబు చిన్నారులకు ఇచ్చి, తానూ తాగారు. తరువాత చిన్నారులతో మమేకమైన సీఎం, వారితో కలిసి కింద కూర్చునే కాసేపు వారితో ముచ్చటించారు. తరువాత పచ్చదనం పెంపులో భాగంగా అంగన్వాడీ కేంద్రం ప్రాంగణంలో మొక్కను నాటారు. అనంతరం రైతులతో ముఖాముఖి నిర్వహించారు. లింగంగుంట్లలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన సీఎం, గానుగ ఎక్కి వేరుశెనగ, కొబ్బరినూనె ఉత్పత్తిని పరిశీలించారు. వ్యవసాయ క్షేత్రంలో రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో సీఎం చంద్రబాబు విత్తనాలు నాటారు. ఆ తర్వాత టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమావేశమయ్యారు.

## విదేశాల్లోనూ 'లేపాక్షి' ఏర్పాటు

-మొదటిపేజీ తరువాయి

ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు... నేతన్నల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్నారు.. చేనేత రంగానికి పూర్వవైభం తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. 365 రోజులూ చేనేతలకు ఉపాధి కల్పించాలన్నదే మా ప్రభుత్వ ధ్యేయం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నూతన ఆంధ్రప్రదేశ్ టెక్స్ టైల్స్ అప్పారెల్ -- గార్మెంట్స్ పాలసీ 2024--29 పాలసీ తీసుకొచ్చాం. ఈ పాలసీలో భాగంగా రాష్ట్రంలో టెక్స్ టైల్స్ రంగంలో రూ.10,000 కోట్ల పెట్టుబడులు ఆకర్షణతో పాటు 2 లక్షల మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం. 93 వేల మంది నేతన్నలకు 50 ఏళ్లకే పెన్షన్లు అందజేస్తున్నాం. పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచాం

**త్రిఫ్ట్ పథకం కింద ప్రతి బడ్జెట్ లో రూ.5 కోట్లు చొప్పున కేటాయిస్తున్నాం.**

15 శాతం సబ్సిడీతో నూలు సరఫరా చేస్తున్నాం. 2024--25లో 90 సంఘాలకు రూ.71.21 కోట్ల విలువైన నూలు సరఫరా చేశాం. 2025--26లో 109 సంఘాలకు రూ.175.20 కోట్ల విలువైన నూలు సరఫరా చేశాం. రెండేళ్లలో కలిపి రూ.246.41 కోట్ల విలువైన నూలు అందించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాం. గత సంవత్సరం వన్ డిస్ట్రిక్ట్--వన్ ప్రొడెక్ట్ కింద ఏపీకి 10 అవార్డులు వస్తే...వాటిలో 4 చేనేత రంగానికే వచ్చాయి. నేతన్నల కుటుంబాల్లో వెలుగులు నింపేలా ఉచిత విద్యుత్ పథకం అమలు. ఏప్రిల్ 1 నుంచి 50,565 చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్లు మగ్గం నేతన్నలకు నెలకు రూ.720లు, ఏడాదికి రూ. 8,640లు లబ్ధి. మరమగ్గం నేతలన్నలకు నెల రూ.1,860లు, ఏడాదికి రూ.21,600లు లబ్ధి. ఈ పథకం కోసం రూ.150 కోట్లు వెచ్చిస్తున్నాం. చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచేలా ఆద్యం, టాటా తనేరియా, కో ఆప్టెక్స్ వంటి సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. తిరుమల తిరుపతి దేవస్థానంతో కూడా ఒప్పందం చేసుకున్నాం. చేనేత వస్త్రాలు, హస్త కళారూపాలు ఒకే చోట విక్రయించేలా షో రూమ్ లు ఏర్పాటు చేస్తున్నాం. చేనేత కార్మికులకు రంగులు వేయడం, బ్లీచింగ్ ఛార్జీలు వేతనాలు పెంచాం. బ్లీచింగ్ ఛార్జీలను రూ.129 నుండి రూ.148కు, డైయింగ్ ఛార్జీలను రూ.362 నుండి రూ.434కు పెంచడం జరిగింది. అదేవిధంగా బెడ్‌షీట్లు నేసే నేతన్నల వేతనాన్ని రూ.83 నుండి రూ.100కు, టవల్స్ నేసే నేత కార్మికుల వేతనాన్ని రూ.31 నుండి రూ.43కు పెంచడం జరిగింది. రాష్ట్రంలో 2.05 లక్షల హస్త కళాకారుల గుర్తించాం. రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో 19 లేపాక్షి షో రూమ్ ల ఉన్నాయి. లేపాక్షి షో రూమ్ లను ఆధునీకరిస్తున్నాం. కొత్తగా రాజమండ్రి ఎయిర్ పోర్టులో లేపాక్షి షో రూమ్ ఏర్పాటు. కళాక్షి వాట్సాప్, తరంగా సేవ పేరుతో ఆన్ లైన్ లోనూ హస్త కళల విక్రయాలు. విదేశాల్లోనూ 'లేపాక్షి' శాఖలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

## పాస్‌పోర్ట్ పోలీస్ వెరిఫికేషన్ సేవల్లో రెండో సారి దక్కిన పురస్కారం

-మొదటిపేజీ తరువాయి

పాస్‌పోర్ట్ అధికారుల సదస్సులో ఆంధ్రప్రదేశ్ పోలీస్‌కు "బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు" ప్రదానం చేశారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ తరఫున ఇంటెలిజెన్స్ విభాగం ఎస్పీ ఎ. రమాదేవి, ఐపీఎస్ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని భారత విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాస్‌పోర్ట్ పోలీస్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా, ప్రజా అనుకూలంగా నిర్వహించడంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ కనబరిచిన విశిష్ట ప్రతిభకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. పాస్‌పోర్ట్ జారీ ప్రక్రియను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడంలో రాష్ట్ర పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను కేంద్ర ప్రభుత్వం ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసించింది. గత ఏడాది కూడా ఇదే పురస్కారాన్ని అందుకున్న ఆంధ్రప్రదేశ్ పోలీస్, వరుసగా రెండో ఏడాది ఈ గౌరవాన్ని దక్కించుకోవడం విశేషం. ఇది రాష్ట్ర పోలీస్ శాఖలోని అధికారులు, సిబ్బంది నిబద్ధత, వత్తి నైపుణ్యం, సేవా దక్షథానికి నిదర్శనంగా నిలుస్తోంది. పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ సేవల్లో భాగస్వాములైన ప్రతి అధికారి, సిబ్బంది కషికి ఈ పురస్కారం గుర్తింపుగా నిలుస్తుందని, భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత వేగవంతమైన, సాంకేతికత ఆధారిత మరియు నాణ్యమైన సేవలను అందించేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

## పాలసముద్రం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా వాసు నాయుడు



**పాలసముద్రం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:** పాలసముద్రం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా వాసు నాయుడు ఎన్నికయ్యారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి శనివారం తెలియజేశారు. గత వారం రోజులుగా విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా వాసు నాయుడుకి మద్దతు తెలిపారని సమాచారం. పాలసముద్రం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వాసు నాయుడు మాట్లాడుతూ.. నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌కి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చిట్టిబాబు నాయుడు కి తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు షణ్ముగం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## స్వచ్ఛ ఆంధ్రలో విద్యార్థుల సేవలు

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరిశుభ్రత, మొక్కల నాటకం



**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, జూన్ 20:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.శంకర్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలోని తరగతి గదులు, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా వివిధ రకాల మొక్కలను నాటి హరితాభివృద్ధికి తమ వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా డా.బి.శంకర్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా ఆరోగ్య పరిరక్షణకు ఎంతో అవసరమని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా సానుకూల ఆలోచనలు పెంపొందుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, విద్యాసంస్థలు,కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు బాధ్యతగా వ్యవహరించాలని విద్యార్థులకు సూచించారు. స్వచ్ఛతతో పాటు పచ్చదనాన్ని పెంపొందించడం కూడా ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని వివరించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మానవహారం నిర్వహించి పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధి ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా.సి. రాజ్యలక్ష్మి, డా.కె.మాధవి,ఎల్.బి.ప్రదీప్ కుమార్, డా.ఏ.చంద్రబాబు,నమ్రత, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పాల్గొన్నారు.

## ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

### టీడీపీ కార్యాలయంలో కేక్ కట్.. ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్నదానం



**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, జూన్ 20:**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను శనివారం కుప్పం పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పి.ఎస్. మునిరత్నం, పీకేఎం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో స్థానిక టీడీపీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... నారా భువనేశ్వరి విద్య,వైద్యం, సామాజిక సేవా రంగాల్లో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవలు వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపాయని కొనియాడారు. ప్రకృతి విపత్తులు, అత్య వసర పరిస్థితుల్లో ట్రస్ట్అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. అనంతరం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా సేవపట్ల నారా భువనేశ్వరికి ఉన్న అంకితభావం ప్రతిఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తోందని నాయకులు అన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడేలా నిరంతరం కృషి చేయడం ఆమె ప్రత్యేకతగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కడ సలహా మండలి సభ్యుడు రాజ్‌కుమార్,పట్టణ టీడీపీ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, బెస్త కుల కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమగళ్, బాజీ ఎంపీపీ డాక్టర్ వెంకటేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్తపేట అభివృద్ధిపై కడపీడీ వికాస్ మర్మత్ సమీక్ష

### డీఎస్పీ,ఆర్డీవో కార్యాలయాల నిర్మాణానికే ప్రాధాన్యం ఇవ్వాలని స్థానికుల విజ్ఞప్తి



**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, జూన్ 20:**

చిత్తూరు జిల్లా కుప్పంపట్టణంలోని కొత్తపేట ప్రాంతంలో ప్రతిపాదిత రైతు బజార్ నిర్మాణ పనులకు సంబంధించిన అంశాలపై కడపీడీ వికాస్ మర్మత్ శనివారం క్షేత్రస్థాయిలో పర్య టించి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజలతో సమావేశమై వారి అభి ప్రాయాలు, అవసరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ రైతు బజార్ నిర్మాణానికి ముందు ప్రజలకు అత్యవసరంగా అవసరమైన డీఎస్పీ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయాల నిర్మాణాన్ని చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ సేవల కోసం ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ రెండు కార్యాలయాలు అందుబాటులోకి వస్తే పరిపాలనా సేవలు మరింత సమర్థవంతంగా అందుతాయని వివరించారు. డీఎస్పీ, ఆర్డీవో కార్యాలయాల నిర్మాణం పూర్తయిన అనంతరం రైతు బజార్‌తో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణపనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజల అవసరాలు, ప్రాంతీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. స్థానికుల విజ్ఞప్తులపై స్పందించిన కడపీడీ వికాస్ మర్మత్ మాట్లాడుతూ.. ప్రజల అభిప్రాయాలను ఉన్న తాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకునేలా కృషిచేస్తామ ని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలోవివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. కొత్తపేట అభివృద్ధికిసంబంధించినఅంశాలపైసమగ్రనివేదికనుసిద్ధంచేసి ప్రభుత్వానికి అందజేయనున్నట్లు సమాచారం.

## బీసీఎన్ విద్యాసంస్థల్లో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:**



12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బీసీఎన్ విద్యాసంస్థలలో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి.సి. నాగరాజ్ ముఖ్య అతిథిగా హాజరై యోగా ఆరోగ్యకర జీవనానికి రాజమార్గమని పేర్కొన్నారు. నిత్యం యోగా సాధన చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుందని తెలిపారు. కుప్పం ఇంజినీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సునీల్ రాజ్ మాట్లాడుతూ ప్రాణాయామం విద్యార్థుల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని పెంపొందిస్తుందని చెప్పా రు. ప్రముఖ యోగా శిక్షకుడు మాస్టర్ గణేష్ విద్యార్థులకు వివిధ యోగాసనాలను ప్రదర్శిం చి సాధన చేయించారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎన్. సాగర్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. యోగం భారతీయ సంస్కృతికి వారసత్వమని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు.

# రాయలసీమ అభివృద్ధికి లక్ష కోట్ల ప్రణాళికలు

## అన్నదాతలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి





**పలమనేరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, జూన్20:**

రాయలసీమ సమగ్ర అభివృద్ధికి సుమారు లక్ష కోట్ల రూపాయలతో భారీ ప్రణాళికలను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేస్తోందని, రైతు సంక్షేమం, తాగునీరు, మార్కెటింగ్ సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి తెలిపారు. శనివారం అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం వల్ల ఆర్థికంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రెండో సంవత్సరానికి సంబంధించిన తొలి విడతగా రైతుల ఖాతాల్లో రూ.7 వేల చొప్పున నేరుగా జమ చేసినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5 వేలు, కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.2 వేలు అందిస్తున్నట్లు వెల్లడించారు. పలమనేరు నియోజకవర్గంలో గత రెండేళ్లలో ఎక్స్టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టు కింద రూ.132 కోట్లు, ఉపాధి హామీ పథకం కింద రూ.70 కోట్లు, జిల్లా ఖనిజ నిధి కింద రూ.9 కోట్లతో రోడ్లు, మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. ఈ ప్రాంత రైతాంగం ఎక్కువగా ఉద్యానవన పంటలపై ఆధారపడుతున్నందున రూ.40 వేల కోట్లతో రోడ్లు, మార్కెటింగ్, నీటి సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తు న్నామని తెలిపారు. రాయలసీమలో మొత్తం లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పలమనేరు సమీపంలోని క్యాటిల్ ఫార్మ్ వద్ద 33 ఎకరాల్లో సమీకృత మార్కెట్ యార్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. దీని ద్వారా రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశం ఉంటుందని చెప్పారు. మదనపల్లి, పుంగనూరు, పలమనేరు, కుప్పం, తంబళ్లపల్లి నియోజకవర్గాల్లో రూ.2,886 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టును అమలు చేసి ప్రతి గ్రామానికి శుద్ధి చేసిన తాగునీటిని 24 గంటలు అందించేందుకు త్వరలో టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించారు. రైతులు సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో పండే సోయాబీన్, పప్పుధాన్యాల సాగు వైపు మొగ్గు చూపాలని సూచించారు. అధికంగా రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించి భూమి సారాన్ని దెబ్బతీయవద్దని సూచించారు. ప్రస్తుత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీతో, చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందిస్తోందని తెలిపారు. మామిడి రైతులకు కూడా ఇన్‌పుట్ సబ్సిడీ రూపంలో కిలోకు రూ.4 అందించే చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, దీపం పథకం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు,తల్లి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.14 వేల చొప్పున తల్లి ఖాతాలో జమ చేసే కార్యక్రమాలను త్వరలో అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, బాలాజీ కో–ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షుడు ఆర్వీ బాలాజీ, కూటమి నాయకులు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యోగయే ఆరోగ్యానికి మార్గం..

### ఐడీపీఎస్‌లో ఘనంగా యోగా దినోత్సవం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 20:**

ప్రతిరోజూ యోగాసనాలు చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చని ఎస్వీ గ్రూప్స్ అధినేత బి.ఎం. దయానిధి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (ఐడీపీఎస్)లో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగాసనాలు, ప్రాణాయామం చేసి యోగా ప్రాముఖ్యతను చాటిచెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు ఒత్తిడిని నియంత్రించడంలో యోగా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. యోగా భారతీయ సంస్కృతికి గొప్ప వారసత్వమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని అన్నారు. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా దినోత్సవాన్ని విజయవంతం చేశారు. యోగా సాధనతో పాఠశాల ప్రాంగణం ఆరోగ్య చైతన్యంతో నిండిపోయింది.

### షికారి కాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని

## సందర్శించిన టీడీపీ నాయకులు

### సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూన్ 20:**

చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపల్ పరిధిలోని షికారి కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని టీడీపీ నాయకులు శనివారం సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, యూనిట్ ఇంచార్జ్ మణి, వార్డు ఇంచార్జ్ రవి, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమగళ్ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి సిబ్బంది, స్థానికులతో మాట్లాడి కేంద్రంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రంలో మౌలిక వసతులు, చిన్నారులకు అందుతున్న సేవలు, భవనం పరిస్థితి, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై ఆరా తీశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులతో పాటు చిన్నారుల సంక్షేమానికి అవసరమైన సౌకర్యాల గురించి వివరాలు సేకరించారు. అనంతరం టీడీపీ నాయకులు మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, విద్యా అభివృద్ధిలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. షికారి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో గుర్తించిన సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చిన్నారులు మెరుగైన వాతావరణంలో సేవలు పొందేలా అవసరమైన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి అర్హుడికి చేరేలా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

## యోగ చేద్దాం ఆరోగ్యంగా జీవిద్దాం..

### ప్రిన్సిపాల్ లావణ్య



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 20:**

యోగా చేద్దాం ఆరోగ్యంగా జీవిద్దాం అని భానోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపాల్ లావణ్య అన్నారు శనివారం ఎట్టేరి శ్రీ బానోద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా విద్యార్థుల చేత యోగ చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లావణ్య మాట్లాడుతూ.. ప్రతిరోజు అరగంట యోగా చేస్తే మానసిక ఒత్తిడిని జయించవచ్చు మనసు ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు అలాగే విద్యార్థుల చేత వివిధ యోగ ఆసనాలు చేయించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యా, కీర్తి,మౌనిక,కవిత మోహన, భారతి, షర్మిల, దుర్గా, లక్ష్మీ, హేమాంజలి, దివ్య కామేశ్వరి, లోకనాథం, నాదముని, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## వెదురు కుప్పం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా గురసాల కిషన్ చంద్



**వెదురు కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూన్ 20:**

వెదురుకుప్పం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా గురసాల కిషన్ చంద్ ఎన్నికయ్యారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి శనివారం తెలియజేశారు... గత వారం రోజులుగా విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా గురశాల కిషన్ చంద్‌కి మద్దతు తెలిపారని సమాచారం... వెదురు కుప్పం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్ మాట్లాడుతూ.. నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌కి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చిట్టి బాబు నాయుడుకి జిల్లా అధ్యక్షుడు షణ్ముగం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన ప్రజాప్రతినిధులు

### చిన్నారులకు అందుతున్న సేవలపై సమీక్ష

**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, జూన్ 20:**



కుప్పం మున్సిపాలిటీ 20వ వార్డులోని రామచంద్ర రోడ్డులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం ప్రజాప్రతినిధులు సందర్శించి అక్కడ అందుతున్న సేవలు, చిన్నారులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. క్లస్టర్ ఇన్‌చార్జ్, కౌన్సిలర్ ఎస్.సోమశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పర్యటనలో అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, విద్యా కార్యక్రమాలు, పరిశుభ్రత, మౌలిక వసతులపై సమీక్ష నిర్వహించారు. కేంద్రంలోని సిబ్బందితో మాట్లాడి చిన్నారుల సంక్షేమానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.సోమశేఖర్ మాట్లాడుతూ.. చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రా లు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి చిన్నారికి సమర్థ వంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దాము, ఎం.ఆర్. సురేష్, జాకీర్, మాజీ సర్పంచ్ గోపినాథ్, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, యూనిట్ ఇన్‌చార్జ్ ఆర్.ఆర్. రవీంద్రనాథ్, వేణుగోపాల్, చిరు వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు మంజు, మాజీ వార్డు సభ్యుడు నాను, 20వ వార్డు పార్టీ అధ్యక్షుడు శ్రీధర్, బూత్ ఇన్‌చార్జ్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143